

రంజాన్ వేళలు
ఇఫ్తార్ | 6:35 శనివారం
సహర్ | 4:50 ఆదివారం

సీఎంను కలిసిన జీవన్ రెడ్డి

జగిత్యాల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కలిశారు. హైదరాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో రేవంత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. నిజామాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

లోక్‌సభ అభ్యర్థుల ఖరారు



- అసెంబ్లీ ఎన్నికల విజయాలతో ఊపు మీదున్న కాంగ్రెస్
- మోదీ చరిష్మాను నమ్ముకున్న బీజేపీ
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై బీఆర్‌ఎస్ ఫోకస్
- రసవత్తరంగా మారనున్న ఇందూరు పార్లమెంట్ ఎన్నిక

జగిత్యాల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేసే ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎవరో తేలిపోయింది. బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్, కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నుంచి మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ బరిలో నిలుస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన విజయం, ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ ఊపు మీదుండగా బీజేపీ మోదీ చరిష్మా, అయోధ్య రామ మందిరం, కేంద్ర ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను నమ్ముకుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై బీఆర్‌ఎస్ ఫోకస్ పెట్టింది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌ల మధ్యే ఉండనుంది. నిజామాబాద్ పార్లమెంట్‌లో ముగ్గురూ ఉద్దండులే బరిలో దిగడంతో త్రిముఖ పోరులో గెలుపోటములపై ప్రజల్లో చర్చ మొదలైంది.

ముగ్గురూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులే...

నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పక్షాల తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఒక ప్రత్యేకత ఉంది. వీరు ముగ్గురు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వేర్వేరు సెగ్మెంట్‌ల నుంచి పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు కావడం విశేషం. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి జగిత్యాల నుంచి పోటీ చేసి బీఆర్‌ఎస్ అభ్యర్థిపై ఓడిపోయారు. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కోరుట్ల సెగ్మెంట్ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్ నిజామాబాద్ రూరల్ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. ప్రస్తుతం ఈ ముగ్గురూ పార్లమెంట్ ఎన్నికల్లో బరిలో దిగుతున్నారు.

ఊపు మీదున్న కాంగ్రెస్...

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ఊపు మీద ఉంది. అదే ఊపుతో ఎలాగైనా పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటడానికి ఉవ్విళ్లూరుతోంది. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలను కలిగి యున్న కాం గ్రెస్ మిగితా నియోజకవర్గాల్లోనూ మెజార్టీ ఓట్లు గ్యారెంటీలపైన ఆశ లు పెట్టుకుంది.

రాష్ట్రంలో అధికారంలో ఉండడం, ఆరు గ్యారెంటీల పథకం పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి విజయానికి దోహదపడుతాయని ఆశిస్తోంది. జగిత్యాల జిల్లాకు చెందిన వ్యక్తిగా జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి అధిక ఓట్లు రాబట్టుకునే అవకాశాలున్నాయని బావిస్తోంది. కోరుట్ల, బోధన్ నియోజకవర్గాలలో గల నిజాం దక్కన్ షుగర్ లిమిటెడ్ కర్మాగారాల పునరుద్ధరణ అంశం తమకు కలిసి వస్తోందని కాంగ్రెస్ అంచనా వేస్తోంది.

మోదీ చరిష్మా.. రామ భక్తిని నమ్ముకున్న బీజేపీ

ప్రస్తుతం వీస్తున్న ప్రధాని మోదీ గాలి, చరిష్మా, అయోధ్య రామ మందిర నిర్మాణ అంశాలు తమకు పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి వచ్చే అంశాలుగా బీజేపీ బావిస్తోంది. దేశ హ్యాట్రిక్ ప్రధానిగా నరేంద్ర మోదీకి అవకాశం ఇవ్వాలని మెజార్టీ ఓటర్లు అనుకుంటున్నారని బీజేపీ నమ్ముతోంది. ఇటీవల జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రధానిచే భారీ బహిరంగ సభ నిర్వ హించి బీజేపీ ప్రచారంపై దృష్టి సారించింది. దీనికి తోడు అయోధ్యలో రామ మందిర నిర్మాణం సైతం బీజేపీకి కలిసి వస్తోందని అనుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు సైతం బీజేపీని గట్టెక్కిస్తుందను కుంటున్నారు. పసుపు బోర్డు, ఎన్‌డీఎస్‌ఎల్ వ్యవహారం బీజేపీకి అనుకూలిస్తుందని అనుకుంటున్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని రెండు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో ఎమ్మెల్యేలను కలిగి యుండడానికి తోడు ఇతర నియోజకవర్గాల్లోనూ బలమైన క్యాడర్ ఉందని విజయం నల్లేరుపై నడకలా మారుతోందని బీజేపీ అంచనా వేస్తోంది. సిట్టింగ్ నిజామాబాద్ స్థానంలో మరోమారు కషాయ జెండా ఎగురవేయడం ఖాయమన్న ధీమాతో బీజేపీ ఉంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై బీఆర్‌ఎస్ ఫోకస్..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై బీఆర్‌ఎస్ ఫోకస్ పెట్టింది. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధాలను ప్రజల్లోకి తీసుకవెళ్లి ఎండ గట్టడంతో పాటు ఓటు రాబట్టు కోవడంపై బీఆర్‌ఎస్ ప్రధానంగా దృష్టి సారించింది. దీనికి తోడు నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో మూడు సెగ్మెంట్‌లు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ప్రాతినిత్యం వహిస్తుండడం కలిసి వస్తోందని బావిస్తోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో అత్యధికంగా ఓట్లు సాధించుకున్న ఊపుతోనే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం విజ యం సాధించాలని ఉవ్విళ్లూరుతోంది. నిజామాబాద్ జిల్లాలో తమ అభ్యర్థికి బలమైన అనుచరగణం ఉండడం, జగిత్యాల జిల్లాలో ఎమ్మెల్యే లను కలిగియుండడం కలిసి వచ్చే అంశాలుగా బీఆర్‌ఎస్ అంచనా వేస్తోంది.

పోటీ రసవత్తరం

లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థులు ముగ్గురూ ఉద్దండులే కావడంతో పోటీ రసవత్తరంగా తయారైంది. బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఒక పర్యాయం ఆర్టీసీ ఛైర్మన్‌గా పనిచేశారు. కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి మంత్రిగా, ఆరు సార్లు ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవం కలిగి ఉండడంతో పాటు ప్రస్తుతం ఎమ్మెల్సీగా వ్యవహరిస్తున్నారు. బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ 2019లో రాజకీయ అరంగేట్రం చేసి తొలి ప్రయత్నంలో నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో అప్పటి సిట్టింగ్ ఎంపీ కల్వ కుంట్ల కవితపై విజయం సాధించారు. బీజేపీ, బీఆర్‌ఎస్ అభ్యర్థులు బీసీ సామా జిక వర్గానికి చెందిన మున్నూరు కాపు కులానికి చెందిన వారు కాగా, కాంగ్రెస్ అభ్యర్థి ఓసీ సామాజిక వర్గానికి చెందిన రెడ్డి కులానికి చెందిన వారు. ఇద్దరు బీసీ అభ్యర్థులతో జీవన్‌రెడ్డి తలపడుతున్నారు.

పటిష్ట ప్రణాళికతో ఎన్నికల నిర్వహణ
ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

జగిత్యాల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పటిష్ట ప్రణాళికతో రానున్న లోక సభ ఎన్నికల నిర్వహణ చేపడుతున్నట్లు ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాయంలో శుక్రవారం నేర సమీక్ష సమావేశాన్ని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించి మాట్లాడారు. నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులు పనిచేయాలన్నారు. ప్రతి కేసు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు, వాహనాల తనిఖీలు ప్రతిరోజు నిర్వహిస్తూనే, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తరుచుగా జరిగే రోడ్డు ప్రమాదాల ప్రాంతాలను గుర్తించి నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమీక్ష సమా వేశంలో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, డీఎస్పీలు రఘ చందర్, ఉమామహేశ్వర్ రావు, రంగా రెడ్డి ఉన్నారు.

జగిత్యాల ఎమ్మెల్యేకు పితృవియోగం



మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న విప్, ఎమ్మెల్సీ..ఇన్‌సెట్‌లో(హన్మంతరావు)ఫైల్

జగిత్యాల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకు నూరి సంజయ్ కుమార్ శుక్రవారం పితృవియోగానికి గురయ్యారు. సంజయ్ కుమార్ తండ్రి, జగిత్యాలకు చెందిన సీనియర్ న్యాయవాది మాకునూరి హనుమంత రావు (89) అనారోగ్య కారాణాల వల్ల మృతి చెందాడు. హనుమంత రావుకు భార్య వత్సల, కుమారులు సంజయ్‌కుమార్, సందీప్, కుమార్తె రవి తలున్నారు. హనుమంతరావు మృతదేహానికి పట్టణంలోని మోతే రోడ్డులో గల శ్మశాన వాటిక శంకర్ ఘాట్‌లో అంత్యక్రియలను నిర్వహించడానికి కుటుంబ సభ్యులు, కార్యకర్తలు ఏర్పాటు చేస్తున్నారు.

●హనుమంత రావు మృతి పట్ల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. సుమారు 1974లో తాను న్యాయవాది వృత్తిలో చేరిన సందర్భంగా అప్పటికే సీనియర్ న్యాయవాదిగా ఉన్న హనుమంతరావు ఎంతో ప్రోద్బలం ఇచ్చారని గుర్తు చేశారు.

బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం...

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తండ్రి హన్మంతరావు మృతి పట్ల బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంతాపం ప్రకటించారు. ఎమ్మెల్యేను ఫోన్లో పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాజ్యసభ సభ్యుడు సురేష్ రెడ్డి, నిజామాబాద్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవి శంకర్, మాజీ మంత్రి రాజేశంగౌడ్ జడ్పీ, మున్సిపల్ చైర్ పర్సన్‌లు దావ వసంత, అడువాల జ్యోతి నివాళులు అర్పించారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

జగిత్యాల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ మున్సిపల్ ఛైర్మన్ నివాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ తనయుడు రాంచంద్రా రెడ్డి హాజరై ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లింలకు ముందస్తు రంజాన్ శుభాకంక్షలు తెలియజేశారు. పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, నాయకులు రాజేందర్, దేవేందర్ రెడ్డి, మన్సూర్ ఉన్నారు.

కుల వృత్తుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట
మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి



నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న చైర్ పర్సన్, నాయకులు

జగిత్యాల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): కుల వృత్తుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. జిల్లా కేంద్రంలోని నాయీ బ్రాహ్మణ కళ్యాణ మండపంలో శుక్రవారం నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కా ర్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయ లక్ష్మి హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించి మాట్లాడారు. కుల సంఘాల బలోపేతానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నా రని, ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. కుల సంఘాల సభ్యులు ఐక్యతగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పెండెం మహేందర్, ప్రధాన కార్యదర్శి రాచమల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మరిపెల్లి గంగరాజం, సహాయ కార్యదర్శి మరిపెల్లి సాగర్, కోశాధికారి శ్రీనివాస్ ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి
నేతలకు సీఎం రేవంత్ రెడ్డి దిశా నిర్ధేశం

జగిత్యాల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం హైద్రాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో పాటు సంబంధిత ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశాన్ని రేవంత్‌రెడ్డి నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఆకాంక్షిస్తూ నేతలకు దిశా నిర్ధేశం చేశారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలను వివరించారు. సుధీర్ఘ రాజకీయ అనుభవం కలిగియుండడంతో జీవన్‌రెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు, కాంగ్రెస్ గెలుపునకు నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నేడు నిజామాబాద్‌లో పార్లమెంటరీ ప్రిలిమినరీ సమావేశం

నిజామాబాద్ పార్లమెంటరీ కాంగ్రెస్ ప్రిలిమినరీ సమావేశాన్ని ఈ నెల 30వ తేదిన నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'తో ఫోన్ ద్వారా మాట్లాడారు. భవిష్యత్తు పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమం, కాంగ్రెస్ విజయం తదితర అంశాలకు సంబంధించి చర్చించడానికి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. తదుపరి అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా కాంగ్రెస్ సమావేశాలు నిర్వ హించడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. వచ్చే నెల 10వ తేదీలోపు అసెంబ్లీ నియోజకవర్గాల సమావేశాలు పూర్తి చేసుకొని మండలాల వారి కార్యక్రమాలపై దృష్టి సారిస్తామన్నారు.



నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని నేతలతో సమావేశం నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

ధర్మపురిలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



ఆలయంలో పూర్ణాహుతి జరుపుతున్న అర్చకులు, సిబ్బంది

వైభవంగా పూర్ణాహుతి

ధర్మపురి, మార్చి 29: ధర్మపురి క్షేత్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు పదవ రోజు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక శ్రీ లక్ష్మీ నృసింహస్వామి, అనుబంధ దేవాలయాల్లో వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక క్షేమార్థం, విశ్వశాంతి కోసం మధ్యాహ్నం బ్రహ్మోత్సవాల్లో భాగంగా యాగశాల వద్ద ముఖ్యంగా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు గోదావరి నదిలో స్నానాలు చేసిన భక్తులు స్వామి వారలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ ఛైర్మన్ జక్కు రవీందర్, డీసీఎంఎస్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో భక్తుల సేవలు

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం పలువురు భక్తులకు సేవలు అందించారు. ఉత్సవాల్లో నిత్యం నిర్వహించే అన్నదానంలో భాగంగా టీటీడీ ధర్మశాల ఆవరణలో దాతల సహకారంతో అన్నదానం చేశారు. ఈవో శ్రీనివాస్, ఉత్స వ కమిటీ ఛైర్మన్ జక్కు రవీందర్ పర్యవేక్షణలో ఆలయ రినోవేషన్ కమిటీ సభ్యులు సేవలు అందించారు. కౌన్సిలర్లు జక్కు పద్మ-రవీందర్, సంతోషి-దినేష్, అన్న పూర్ణ సేవా సమితి బాధ్యులు పెద్దనరేందర్, పాత బాలచందర్, వాసవీ సేవాదళ్ పట్టణ అధ్య క్షుడు రమేష్, ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ శాఖల అధ్యక్షులు సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

●బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు ఆలయానికి రూ 1,17,852 ఆదాయం లభించినట్లు ఈవో తెలిపారు.

వీటిలో వివిధ రకాల పూజల టిక్కెట్లు విక్రయించగా రూ 47,166, ప్రసాదాల విక్రయం ద్వారా రూ 43,040 లభించాయి. అన్నదా నం కోసం భక్తులు రూ 27,646 విరాళాలు సమ ర్పించినట్లు వివరించారు.

●బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 30న శనివారం రాత్రి 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి పుష్ప యాగం, రాత్రి 9 గంటలకు శ్రీ లక్ష్మీ నృసిం హ స్వామి ఏకాంతోత్సవం ఉంటుంది. సాంస్కృ తిక కార్యక్రమాల్లో భాగంగా శేషప్ప కళావేదికపై రాత్రి 6-30 గంటల నుంచి కూచిపూడి నృత్య ప్ర దర్శన ఉంటుంది.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన

ధర్మపురి క్షేత్రంలోని శేషప్ప కళావేదికపై కుమా రి లాస్య, శ్రీకృతిచే నిర్వహిం చబడిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

అలాగే ఆనంద్‌వర్ధన్ ఏకపా త్రాభినయనం, శ్రీ లక్ష్మీ నరసింహ నాట్య మండలిచే శ్రీకృష్ణ రాయబారం పౌరాణిక నాటకం ఆకట్టుకుంది. కళాకారులను ఆలయ ఈవో సంక టాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ ఛైర్మన్ జక్కు రవీందర్ శాలువా కప్పి సన్మానించారు.



లాస్య కూచిపూడి నృత్య ప్రదర్శన

రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్రగాయాలు

కోరుట్ల, మార్చి 29: పట్టణ శివారులోని జాతీయ రహదారి సబ్‌స్టేషన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మెట్‌పల్లి పట్టణానికి చెందిన దంపతులకు తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం కోరుట్ల పట్టణం నుంచి మెట్‌పల్లి వైపు వెలుతున్న గూడపాటి దుర్గప్రసాద్, రాధ దంపతులు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా మెట్‌పల్లి నుంచి కోరుట్ల వైపు వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో దంపతులు తీవ్ర గాయాలపాలయ్యారు. గమనించిన స్థానికులు 108 సిబ్బందితో పాటు పోలీసులకు సమాచారం అందించారు. 108 సిబ్బంది క్షతగ్రాతులను చికిత్స నిమిత్తం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో దంపతులను మెరుగైన చికిత్స నిమిత్తం జగిత్యాల అసుపత్రికి తరలించారు. దుర్గప్రసాద్-రాధ దంపతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుడివాడకు చెందిన వారు కాగా 15 ఏళ్ల క్రితం మెట్‌పల్లి పట్టణంలోని నివాసం ఉంటూ భవన నిర్మాణ కార్మికులుగా పని చేస్తున్నట్లు తెలిసింది.

వ్యభిచార గృహాలపై దాడులు

వేములవాడ, మార్చి 29: వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధి ప్రాంతంలో గల వ్యభిచార గృహాలపై పోలీసులు శుక్రవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. ఇతర ప్రాంతాల నుంచి యువతులకు మాయ మాటలు చెప్పి తీసుకువచ్చి బలవంతంగా వ్యభిచారం చేయిస్తున్నారన్న సమాచారం మేరకు డిఎస్పి కే నాగేంద్రచారి నేతృత్వంలో వేములవాడ పట్టణ పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. ఈ సందర్బంగా వ్యభిచార గృహాల్లో అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు యువతులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో కలిసి కౌన్సెలింగ్ నిర్వహించారు. వరంగల్, కొత్తగూడెం ప్రాంతాల నుంచి వారిని ఇక్కడికి తీసుకువచ్చినట్లు గుర్తించారు. అనంతరం వారిని సిరిసిల్లలోని సఖి సెంటర్‌కు తరలించారు. వ్యభిచార గృహాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని డీఎస్పి నాగేంద్రచారి తెలిపారు.

ఏటీఎం దొంగల కోసం పోలీసుల గాలింపు

- బీహార్, ఉత్తరప్రదేశ్ గ్యాంగ్‌లపై పోలీసుల అనుమానం
- నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీస్ టీమ్



దొంగతనం జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు (ఫైల్)

హుజూరాబాద్, మార్చి 29: పట్టణంలోని నడిబొడ్డున గల ఎస్‌బీఐ ఏటీఎంలో దొంగతనం చేసి పారిపోయిన వారి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. ఇందుకోసం ఓ ప్రత్యేక పోలీస్ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఇప్పటికే బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన గ్యాంగ్‌లపై పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ నెల 18న హుజూరాబాద్ కోర్టు సమీపంలోని ఎస్‌బీఐ ఏటీఎంలో సుమారు రూ. 25లక్షల నగదును పెట్టి బ్యాంకు అధికారులు వెళ్లారు. రెండ్రోజుల అనంతరం గుర్తు తెలియని వ్యక్తులు గ్యాస్ కట్టర్లతో ఏటీఎం మిషన్‌ను కట్ చేసి, అందులోని రూ. 8.64లక్షలు దోచుకెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసులు క్లూస్ టీమ్‌ను పిలిపించి వేలిముద్రలు సేకరించారు. ఏటీఎం చోరీపై సీపీ అభిషేక్ మొహంతి పోలీసుల తీరుపై మండిపడ్డారు. రాత్రి వేళల్లో పోలీసుల గస్తీ బృందాలు తిరగకపోవడంతోనే ఈ దొంగతనం జరిగిందని, పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో ఏసీపీ శ్రీనివాస్‌జీ, టౌన్ సీఐ బొల్లం రమేష్ ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసి బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్లి పాత నేరస్థుల వివరాలు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఏటీఎంలో దొంగతనం జరిగిన రాత్రి సెల్‌ఫోన్ ఆధారంగా డేటా సేకరిస్తున్నారు. కానీ సదరు గ్యాంగ్ నిర్వాహకులు సెల్‌ఫోన్ వాడకుండా జాగ్రత్తలు పడినట్లు సమాచారం. ఇటీవల పాత నేరస్థులు, జైలు నుంచి విడుదలైన వారి వివరాలను సేకరిస్తున్నారు. ఆరు నెలల క్రితమే హుజూరాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లోని ఏటీఎంను పగలగొట్టిన విషయం మరువకముందే ఈ దొంగతనం జరగడం విశేషం. ఏటీఎం దొంగతనం పోలీసులకు సవాల్‌గా మారింది.

కన్నుల పండువగా నృసింహుడి రథోత్సవం


స్వామివారి రథయాత్రలో పాల్గొన్న ప్రజలు


స్వామివారి దర్శనం కోసం బారులుదీరిన భక్తులు


స్వామివారిని దర్శనం చేసుకుంటున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, మార్చి 29: ధర్మపురి లక్ష్మీనృసింహస్వామి రథోత్సవం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య పూర్ణాహుతి అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ, శ్రీ వేంకటేశ్వర, శ్రీ రామలింగేశ్వర స్వామి వారల ఉత్సవ మూర్తులను ఆలయం నుంచి బయటకు తీసుకొచ్చి రథాలపై ఆశీనులు చేశారు. భక్తులు క్యూలైన్ ద్వారా వెళ్లి స్వామి వారలను దర్శించుకున్నారు. సాయంత్రం స్వామివారల రథాలను క్షేత్రంలోని పుర వీధుల గుండా ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారల రథాలను తిరిగి ఆలయం వరకు ఊరేగించారు. అర్చకులు రాత్రివేళలో చక్రతీర్థ స్నానానికై గోదావరి నదికి వెళ్లి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం వధూవరులు ఇరువురికి పుష్పయాగం నిర్వహించారు.

యజ్ఞాచార్యులు కందాళై పురుషోత్తమా చార్యులు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ఆలయ ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, రమణచార్య, నరసింహమూర్తి, అశ్విన్, వంశీకృష్ణ, విజయ్, మోహన్, నవీన్, అరుణ్, హరినాథాచార్య, ప్రదీప్ రాత్రి 8 గంటల వరకు ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ పర్యవేక్షణలో ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌ఐలు ఉదయ్‌కుమార్, సిబ్బంది బందోబస్తు నిర్వహిం చారు. రథోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొని స్వామి వారలను దర్శించుకున్నారు. అలాగే ఆల యంలో స్వామి వారిని దర్శనం చేసుకున్న ప్రభుత్వ విప్‌ను వేదపం డితులు, అర్చకులు ఘనంగా ఆశీర్వదించి, స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు బహూకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు, జడ్పీటీసీ బత్తిని అరుణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, ఆర్యవైశ్య మహిళా సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు జక్కు పద్మ, ఆర్యవైశ్య, వర్తక సంఘాల పట్టణ అధ్యక్షులు మురికి శ్రీనివాస్, పాల్గొన్నారు.


రథయాత్రను ప్రారంభిస్తున్న అర్చకులు


మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

బోయినపల్లి, మార్చి 29: ఓ వ్యక్తిని ఉపాధి కోసం గల్ఫ్‌కు పంపిస్తానని నమ్మించి డబ్బులు కాజేసి మోసం చేసిన వ్యక్తిని శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు బోయినపల్లి ఎస్సై పృథ్వీదర్ గౌడ్ తెలిపారు. మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన కొండ చిరంజీవి అనే వ్యక్తిని కొనరావుపేట మండలంలోని గోత్రాల ప్రశాంత్ గల్ఫ్ పంపిస్తానని నమ్మించాడు చిరంజీవి వద్ద లక్ష పదివేల రూపాయలను తీసుకొని ప్రశాంత్ మోసం చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు ప్రశాంత్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్టు ఎస్సై తెలిపారు.

గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరి అరెస్ట్

మల్లాపూర్, మార్చి 29: మండలంలోని ఓబులాపూర్ గ్రామ శివారులోని చెక్ పోస్టు వద్ద గంజాయి రవాణా చేస్తున్న నిందితులను పట్టుకున్నట్లు మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు తెలిపారు. శుక్రవారం మల్లాపూర్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఎస్పీ సన్‌ప్రీతిసింగ్ ఆదేశాల మేరకు మల్లాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్ సిబ్బందితో మండలంలోని ఓబులపూర్ గ్రామ శివారులోని చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీలను చేపట్టారు.

అదే సమయంలో అక్కడికి ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని నార్నూర్ గ్రామానికి చెందిన నాంపెల్లి రామేశ్వర్, బాలుడి సహాయంతో గంజాయిని తీసుకొని ద్విచక్ర వాహనంపై అక్కడి వచ్చారు. అక్కడ ఉన్న పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా ఎస్సై సిబ్బంది సహాయంతో వారిని పట్టుకున్నారు. నిందితులను విచారించగా వారి వద్ద ఐదు వేల రూపాయల విలువ గల 200 గ్రాముల గంజాయి దొరికింది. దీనిని మండలంలోని పరిసర ప్రాంతాల్లోని గ్రామాల్లో గంజాయి విక్రయించడానికి తీసుకెళ్తుతున్నట్లు తెలిపారు. వారి వద్ద గంజాయి, ద్విచక్రవాహనం, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న ఎస్సైతో పాటు సిబ్బంది కిరణ్‌కుమార్, రాజేష్, మారుతిలను జిల్లా ఎస్పీ, డీఎస్పీ, సీఐ అభినందించారు.


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు

సిరిసిల్ల జిల్లాలో రూ. 2.96 లక్షలు పట్టివేత



ఎదురుగట్ల వద్ద పోలీసుల తనిఖీలో పట్టుబడ్డ లక్ష రూపాయల నగదు


పెద్దమ్మ చెక్‌పోస్టు వద్ద నగదును పట్టుకున్న పోలీసులు

గంభీరావుపేట, మార్చి 29: గంభీరావుపేట మండలం పెద్దమ్మ స్టేజి చెక్ పోస్టు వద్ద ఏలాంటి అధారాలు లేకుండా తరలిస్తున్న రూ లక్ష 41 వేల నగదును పట్టుకున్నట్లు ఎస్‌ఐ రామ్మోహన్ తెలిపారు. కామారెడ్డికి చెందిన భరద్వాజ్ అనే వ్యక్తి ఆర్టీసీ బస్సులో లక్షా 41 వేలను ఏలాంటి అధారాలు లేకుండా తీసుకవెళ్తుండగా పట్టుకున్నట్లు ఎస్‌ఐ వెల్లడించారు. పట్టుకున్న నగదును సీజ్ చేసి ఎలక్షన్ సెల్ రిటర్నింగ్ అఫీసర్‌కు అప్పగించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

రుద్రంగి: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రుద్రంగి మండల కేంద్రం శివార్లో రాజన్న సిరిసిల్ల, జగిత్యాల రెండు జిల్లా సరిహద్దు చెక్ పోస్టును చందుర్తి సర్కిల్ సీఐ వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా 55 వేల నగదును పట్టుకొని సీజ్ చేసినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్యూటీలో ఉన్న ప్రతీఒక్క అధికారి అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సందర్భంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సిరిసిల్ల అశోక్, తదితరులు ఉన్నారు

వేములవాడ రూరల్: వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో లక్ష రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మారుతీ తెలిపారు. ఎదురుగట్ల వద్ద శుక్రవారం సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తుండగా వేములవాడ పట్టణానికి చెందిన అబ్దుల్ రహీం లక్ష రూపాయలను కలిగి ఉండగా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మారుతీ మాట్లాడుతూ ఎన్నికల నియామవళి ప్రకారం ఒక వ్యక్తి సరైన ఆధారాలు లేకుండా 50 వేలకు మించి డబ్బును కలిగి ఉండవద్దన్నారు.

ఎస్సారెస్పీ డి-40 అనుబంధ కాల్వల ధ్వంసం

- పట్టించుకోని ఎస్సారెస్పీ అధికారులు
- 100 ఎకరాల పంటలకు ముప్పు

కోరుట్ల రూరల్, మార్చి 29: పట్టణ శివారులోని ఎస్సారెస్పీ ప్రధాన కాల్వకు అనుసందానంగా అధికారులు సాగు, తాగు నీటి సరఫరా కోసం చెరువులో నింపే విధంగా డి-40 కాల్వను నిర్మించారు. మండలంలో పలు గ్రామాలకు తాగు, సాగునీరు అందే విధంగా అనుబంధంగా కాల్వలను ఏర్పాటు చేశారు. మండలంలోని గుమ్లాపూర్, వెంకటాపూర్, మాదాపూర్, పైడిమడుగు శివారు వరకు డి-40 కాల్వకు పిల్ల కాల్వలను ఏర్పాటు చేసి సాగు నీటి సరఫరా చేస్తున్నారు. అదే విధంగా డి-40 కాల్వకు పలు ప్రాంతాల్లో పిల్ల కాల్వలను ఏర్పా టు చేసి వెంకటాపూర్ గ్రామ శివారులోని చింతల చెరువు వరకు కాల్వ నిర్మాణం చేసి సాగునీరుతో పాటు చెరువు నిండే విధంగా చర్యలను తీసుకున్నారు. ప్రస్తుతం కోరుట్ల పట్టణ శివారులోని పాలిటెక్నిక్ కళాశాల ప్రాతంలో ఉన్న భూయజమానులు ఉప కాల్వకు ఏర్పాటు చేసిని పిల్ల కాల్వను ధ్వంసం చేసి కబ్జాకు చేసుకుంటున్నారు. అక్కడ ఉన్న బడా వ్యాపారులు తమ స్థలంలో ప్రహరీ నిర్మాణాలను చేపట్టారు. ప్రహరీ నిర్మాణంలో వారి భూమి నుంచి వెలుతున్న పిల్ల కాల్వను ధ్వంసం చేసి అక్రమ నిర్మాణం చేయగా కొందరు తాత్కాలికంగా కాల్వ నిర్మాణం చేసి కాల్వ భూమిని కబ్జా చేయడం విమర్శలకు తావిస్తోంది. దీంతో పట్టణ శివారు నుంచి మండలంలోని వెంకటాపూర్ ప్రాంతంలోని చింతల చెరువు వరకు సుమార్ వంద ఎకరాల వరకు పంట సాగుకు నీరు అందకా ఎండిపోయే పరిస్థితి నెలకొంది. డి-40 కాల్వ వద్ద భూ యజమానలు ఇలాంటి చర్యలకు పాల్పడడంతో చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందక వంద ఎకరాల్లో పొలాలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని అధికారులకు రైతులు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారులు పర్యవేక్షణ జరిపి సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.


పిల్ల కాల్వను ధ్వంసం చేసి నిర్మాణం చేపడుతున్న ప్రదేశం

రాజన్న క్షేత్రంలో బలిహరణం

- స్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

వేములవాడ, మార్చి 29: వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రంలో శివకల్యాణోత్సవాలలో భాగంగా శుక్రవారం జంగమ అర్చకులు బలిహరణం ఘనంగా నిర్వహించారు. శివకల్యాణ ఉత్సవాల మూడోరోజు ఉదయం రాజరాజేశ్వరస్వామివారికి స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు తొలుత మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, అభిషేకములు, పారాయణములు నిర్వహించారు. అనంతరం అవాహిత దేవతాహోమము, ఔపాసనము, బలిహరణము గావించారు. అనంతరం రాత్రి స్వామివారి కల్యాణమంటపంలో సదస్యము నిర్వహించారు. ఆలయ అధికారులు, భక్తులు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.

● **నేడు రథోత్సవం..**

వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రంలో శనివారం స్వామివారల రథోత్సవం నిర్వహించనున్నారు. ఐదు రోజుల పాటు నిర్వహించే శివకల్యాణ మహోత్సవాల్లో భాగంగా గురువారం పార్వతీరాజరాజేశ్వరస్వామివారల కల్యాణం నిర్వహించగా, శనివారం మధ్యాహ్నం గం.3-05లకు పార్వతీ రాజరాజేశ్వరస్వామి, లక్ష్మీఅనంతపద్మనాభస్వామివారలను రథంపై పట్టణ వీధుల మీదుగా ఊరేగిస్తారు. రాత్రి 8.30 గంటలకు స్వామివారి కల్యాణ మంటపంలో శృంగార వసంతోత్సవం నిర్వహిస్తారు.

● **భక్తుల సందడి..**

వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం శుక్రవారం భక్తులతో రద్దీగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయ కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించిన అనంతరం సర్వదర్శనం, శీఘ్రదర్శనం క్యూలైన్ల మీదుగా ఆలయంలోకి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కును పెద్ద సంఖ్యలో భక్తులు చెల్లించుకున్నారు. శివకల్యాణం ఉత్సవాల సందర్భంగా గర్భాలయ ప్రవేశం నిలిపివేసి లఘు దర్శనం అమలు చేశారు. అనుబంధ ఆలయమైన బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయం సైతం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనం మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు ఎదురుకాకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.


బలిహరణము నిర్వహిస్తున్న జంగమ అర్చకులు


హోమం నిర్వహిస్తున్న అర్చకులు


స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు


కోడె మొక్కు చెల్లించుకుంటున్న భక్తులు

వరద కాలువకు నీటిని విడుదల చేయాలి


గంగాధరలో ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

గంగాధర, మార్చి 29: వరద కాలువకు నీటిని విడుదలచేసి పంటలను కాపాడాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం గంగాధర మండలం కురిక్యాల వరద కాలువపై బీజేపీ ఆద్వర్యంలో నీటిని విడుదల చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన బీజేపీ నాయకులు మాట్లాడుతూ వరదకాలువపై ఆధారపడి సాగు చేసిన వేలాది ఎకరాల్లో పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చివరి దశలో నీరందక కళ్ల ముందే పంటలు ఎండుతున్నాయని, ప్రభుత్వం సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ధర్నాతో రహదారిపై ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్, ఆయా మండలాల అధ్యక్షులు అశోక్, రవీందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దూలం కళ్యాణ్‌గౌడ్, శ్రీపతి చంద్రశేఖర్, వినయ్ సాగర్, గుండారపు సంపత్, రేండ్ల శ్రీనివాస్, పంజాల ప్రశాంత్ పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల పట్టివేత

వీణవంక, మార్చి 29: మండలంలోని మామిడాలపల్లిలో పేకాట ఆడుతున్నారన్నా పక్కా సమాచారంతో పోలీసులు ఓ ఇంటిపై దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకున్నామని ఎస్‌ఐ తోట తిరుపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేకాట ఆడుతున్న వారి నుంచి 11,930 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి వారిని కోర్టులో హాజరు పరుచనున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వీణవంక, మార్చి 29: మండలంలోని చల్లూరు, మామిడాలపల్లి మానేరు వాగుల నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తిరుపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చల్లూరు గ్రామనికి చెందిన బొంగోని తిరుపతి మామిడాలపల్లి గ్రామానికి చెందిన పురంశెట్టి రవీందర్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణ చేయడంతో వారిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను పోలీసుస్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రాయపట్నంలో చైన్ స్నాచింగ్

ధర్మపురి, మార్చి 29: ధర్మపురి మండలంలోని రాయపట్నం గ్రామంలో అక్కలి అంతమ్మ అనే మహిళ మెడలో నుంచి గుర్తు తెలియని వ్యక్తులు రెండు తులాల బంగారు పుస్తెల తాడును శుక్రవారం అపహరించారు. గ్రామంలోని పెట్రోల్ బంక్ సమీపంలో దోసకాయలు విక్రయిస్తున్న అంతమ్మ వద్దకు బైక్‌పైన ఇద్దరు వ్యక్తులు వచ్చారు. అనంతరం దోసకాయలు కొనుగోలు చేసినట్లు నటించి డబ్బులు ఫోన్ పే ద్వారా చెల్లిస్తానని చెప్పి ఆమె వద్ద ఉన్న సెల్ ఫోన్‌ను తీసుకున్నారు. ఆమె మెడలోని రెండు తులాల బంగారు పుస్తెల తాడును వచ్చిన వ్యక్తులు స్నాచింగ్‌కు పాల్పడ్డారు. దీంతో బాధితురాలు బోరున విలపించి, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ ఉదయ్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

లింగంపేటలో వరుస చోరీలు

జగిత్యాల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణంలోని 10వ వార్డులో ఉన్న లింగంపేటలో వరుస చోరీలు జరిగాయి. రెండురోజులుగా దొంగలు విద్యుత్ కరెంటు మోటార్‌తో పాటు బోరు మోటారును అపహరించుకు వెళ్లారు. ఎలుకబావి వాడలో నూతనంగా నిర్మించిన ఓ గృహం వద్ద బోరు మోటారును అపహరించుకవెళ్లిన దొంగలు తాజాగా సిరికొండ ధర్మయ్యకు చెందిన వ్యవసాయ మోటారును అపహరించారు. దీంతో రైతులతో పాటు ప్రజలు ఆందోళనకు గురువుతున్నారు. పోలీసులు నైట్ బీట్లను మరింత పెంచి దొంగతనాలు జరుగకుండా అరికట్టాలని కొరుతున్నా రు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఒంటికి నిప్పంటించుకొని యువకుడి ఆత్మహత్య


కల్యాణ్‌రామ్ (ఫైల్)

రాయికల్, మార్చి 29: రాయికల్ పట్టణానికి చెందిన బుస్స కల్యాణ్‌రామ్(18) అనే యువకుడు మానసిక స్థితి సరిగా లేక ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుఉని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై అజయ్ తెలిపారు. ఈ యువకుడి మృతదేహాన్ని ఇటిక్యాల గ్రామ శివారులోని పౌల్ట్రీ ఫాంలో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. రాయికల్ పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. ఎస్సై కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రాయికల్ పట్టణానికి చెందిన బుస్స కళ్యాణ్ రామ్ ఇంటర్ పూర్తి చేసి ఇంటి వద్దే ఉంటున్నాడు ఇతని మానసిక స్థితి బాగలేకపోవడంతో కుటుంబసభ్యులు ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. తీవ్ర డిప్రెషన్‌లో ఉన్న కల్యాణ్ రామ్ గతంలో ఆత్మహత్యకు యత్నించగా కుటుంబసభ్యులు కాపాడారు. ఈ యువకుడు గురువారం రాత్రి ఇంట్లోంచి వెళ్లిపోయి తిరిగి రాకపోవడంతో శుక్రవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతలోనే ఆ యువకుడు శవమై కనిపించాడని తెలిపారు. మృతుని తండ్రి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వడదెబ్బతో ఆశా కార్యకర్త మృతి


రాజేశ్వరి(ఫైల్)

తిమ్మాపూర్, మార్చి 29: మండలంలోని నేదునూర్ గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త కవ్వంపల్లి రాజేశ్వరి(43) వడదెబ్బతో మృతి చెందింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. కవ్వంపల్లి రాజేశ్వరి బుధవారం ఎండలో గ్రామంలో సర్వే నిర్వహించింది. సాయంత్రం అస్వస్థతకు గురికాగా కరీంనగర్‌లోని అసుపత్రికి తరలించారు. అసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. రాజేశ్వరికి ఇద్దరు కుమారులు, భర్త ఉన్నారు.

● **రాజేశ్వరి కుటుంబాన్ని ఆదుకోవాలి..**

ఆశా కార్యకర్త కవ్వంపల్లి రాజేశ్వరి పని ఒత్తిడి కారణంగా వడదెబ్బ తగిలి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎడ్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మారేళ్ల శ్రీలత డిమాండ్ చేశారు. శుక్రవారం వారు నేదునూర్‌లో రాజేశ్వరి మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాజేశ్వరి కుటుంబానికి 10లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నాయిని రజిత, ప్రధాన కార్యదర్శి వెంకట లక్ష్మి, నాయకులు విజయ, స్వప్న, శ్వేత, రజిత, అంజలి పాల్గొన్నారు.

టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

కరీంనగర్ టౌన్, మార్చి 29: విద్యాహక్కు చట్టం-2009 అమలు కంటే ముందు నియామకమైన టీచర్లకు పదోన్నతులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి రాజిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా నగరంలోని జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు వై ఉమారాణి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం -2009, ఒకటి ఏప్రిల్ 2010 నుంచి అమలులోకి వచ్చిందని, ఆ తేదీ కంటే ముందు నియామకమైన టీచర్లకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. డీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు ఎం రఘుశంకర్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్లలో రాష్ట్రంలో పాఠశాల విద్య అస్తవ్యస్తమైందని, ఈ ప్రభుత్వమైనా పాఠశాల విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పల్కల ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ 16 నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని కోరారు. ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకొని పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను విడుదల చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిగా జమ్మికుంట మండలం కోరపల్లి హైస్కూల్‌లో పనిచేస్తున్న ఆవాల నరహరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు కె రాజమౌళి, ఏ దామోదర్, ఎస్ అంజయ్య, ఎ శ్రీనివాస్, కె కిషన్‌రెడ్డి, టి తిరుపతి, పి నర్సయ్య, వి రాంకిరణ్ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

మెట్‌పల్లి, మార్చి, 29 : మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన పుప్పాల లింబాద్రిని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్ సన్మానించారు. పట్టణంలో ఇటీవల నిర్వహించిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఐదో సారి అధ్యక్షుడిగా ఎన్నికైనా పుప్పాల లింబాద్రిని శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం నాయకులతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ బీసీ బిడ్డ అయిన సీనియర్ న్యాయవాది పుప్పాల లింబాద్రి ఐదో సారి అధ్యక్షుడుగా ఎన్నికవడం చాలా ఆనందంగా ఉందన్నారు. బీసీ వర్గాల సమస్యలను పరిష్కరించడానికి తన వంతుగా కృషి చేయాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మల శంకర్, ఆకుల శ్రీనివాస్, మాచర్ల సదానందం, అంగిరి శేఖర్, తుమ్మనపల్లి రాజు, బండి నాగరాజు, గంగోని సురేష్, మంచాల శివ, బాస నర్సింగరావు, డాకూరి వెంకటేశ్వర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని

బీసీ సంక్షేమసంఘం జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్



నియమాక పత్రం అందజేస్తున్న వెంకటేశ్వర్

మెట్‌పల్లి, మార్చి, 29 : బీసీల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్ పిలుపు నిచ్చారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం మెట్‌పల్లి డివిజన్ యువజన విభాగం అధ్యక్షుడుగా ఆర్మూర్ రంజిత్, పట్టణ ప్రతినిధిగా బండి నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా గంగుల ఉపేంద్ర, మండల ప్రధాన కార్యదర్శిగా చిలువేరి మల్లేశ్, కార్యదర్శిగా మంతెన గణేష్, మండల యువజన సంఘం అధ్యక్షుడుగా చెక్కుల శ్రీకాంత్, కార్యదర్శిగా చింతకుంట దేవేందర్‌లను నియమించినట్లు శుక్రవారం ఆయన తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాండభేరి నరేష్‌ల ఆదేశాల మేరకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బీసీల ఐక్యతను చాటాలన్నారు. రాష్ట్రంలో బీసీలను ఓటరులగా ఉన్నామని, ఇకపై పాలకులను యాచించకుండా రాజకీయాలను శాసించే విధంగా బీసీలు తయారు కావాలనదే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బొమ్మల శంకర్, ఆకుల శ్రీనివాస్, ఆవుల శ్రీకాంత్, మాచర్ల సదానందం, గంగోని సురేష్, మంచాల శివ, పాల్గొన్నారు.

సొసైటీ అభివృద్ధికి సహకరించాలి

సిర్పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అంజిరెడ్డి

మల్లాపూర్, మార్చి, 29 : మండలంలోని సిర్పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం అభివృద్ధికి సభ్యులు సహకరించాలని చైర్మన్ అంజిరెడ్డి కోరారు. శుక్రవారం గ్రామంలోని సొసైటీలో నిర్వహించిన మహా జన సభను చైర్మన్ అధ్యతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సీఈవో పరమేశ్వర్ నిర్వాకంతో డిపాజిట్ దారులకు సకాలంలో నగదును అందజేయకపోవడం జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందకుండా సహకారం సంఘం అభివృద్ధికి సహకరించాలన్నారు. పరమేశ్వర్ ఆస్తులను నిబంధనల ప్రకారం విక్రయించి డిపాజిట్ దారులకు న్యాయం చేస్తామన్నారు. సొసైటీ లావాదేవిలపై సభ్యుల సమక్షంలో చర్చ నిర్వహించి వారి సలహాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, డైరెక్టర్లు, సభ్యులు, రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



ఆశ్రమంలో అన్నదానం చేస్తున్న కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి

రాయికల్, మార్చి 29: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ మండలం రేగుంట నివేదిత అనాథ ఆశ్రమంలో కోరుట్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మానుక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఉన్న వ్యక్తి ఎన్టీఆర్ అని, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో టీడీపీ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాలె మారుతి, చొప్పరి శేఖర్, ఎండీ నజీరుద్దీన్, షేక్ దస్తగిరి, ఎనగందుల శ్రీనివాస్, మహ్మద్ సమీర్ పాల్గొన్నారు.

రాయికల్: మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం మండల నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ కమిటీ కార్య నిర్వాహక కార్యదర్శి సోమ నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు మోర గణేష్, మండల ప్రధాన కార్యదర్శి బొల్లారపు రాజేశం, నామని లక్ష్మీనర్సయ్య, సురకంటి చిన్న రాజరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులుగా చంద్రయ్య

గొల్లపల్లి, మార్చి 29 ! మండలంలోని చిల్వాకోడూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు చొప్పదండి చంద్రయ్య కాంగ్రెస్ సేవాదళ్ ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా అధ్యక్షులు అందే మారుతి బాహుజీ చంద్రయ్యను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్‌కు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి, నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు దిశానిర్దేశం చేశారు.

గుంతల రోడ్డు బాగు పడేదెప్పుడో...?



అధ్వానంగా ఉన్న బొమ్మెన - దూలూరు రోడ్డు

కథలాపూర్, మార్చి 29 : మండలంలోని బొమ్మెన, దూలూరు, తక్కళ్ళపల్లి రోడ్డు గుంతల మయంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నారు. మేడిపల్లి, భీమారం మండలాలను కలిపే ఈ రోడ్డు గతుకులమయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. మోకాలి లోతు గుంతలు ఏర్పడ్డ కారణంగా ద్విచక్ర వాహన చోదకులు రోడ్డుపై వెళ్ళాలంటే హడలిపోతున్నారు. అధ్వానంగా ఉన్నందు వల్ల ఈ రూట్‌లో ఆర్టీసి అధికారులు ట్రిప్పులు రద్దు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కథలాపూర్, కోరుట్ల వంటి ప్రాంతాలకు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఇక్కట్లు ఎదురవుతున్నాయి. రాత్రి వేళల్లో దగ్గరికి దాకా వెళ్తేగానీ గుంతలు కనిపించని పరిస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మండల కేంద్రం నుంచి భీమారం, మేడిపల్లి మండలాలకు ఈ రోడ్డు అతి దగ్గరగా ఉండడం వల్ల ఆయా మండలాల ప్రజలు ఇటు వైపు నుంచే వెళ్తుంటారు. ఈ రోడ్డును బాగు చేసి ప్రయాణికుల అవస్థలు తీర్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

వైద్యులు లేని దవాఖానాలు

- యునాని ఆసుపత్రుల్లో ఏడాదిగా లేని డాక్టర్లు
- ఫార్మసిస్ట్‌లచే నిర్వహణ
- వైద్య సేవలు, మందులు అందక రోగుల ఇబ్బందులు

మల్యాల, మార్చి 29: దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు ఎంతో ఉపశమనం కలిగించే యునాని ఆసుపత్రుల్లో రోగులకు వైద్య సేవలు అందడం లేదు. దీంతో రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. డాక్టర్లు లేని దవాఖానాలు, మందులు అందక రోగులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఏడాదిగా వైద్యులు లేకపోవడంతో ఫార్మసిస్ట్‌లే ఉన్నపాటి అరకొర మందులు అందిస్తున్నారు. దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఈ యునాని ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం ఉండగా ప్రభుత్వం ఈ ఆసుపత్రులపై నిర్లక్ష్యం వహిస్తుండడంతో ఆసుపత్రుల నిర్వహణ మొక్కుబడిగా మారింది. ఓ దశలో మూతపడే స్థాయికి చేరుకున్నట్లు అవుతుంది. దీర్ఘకాలిక రోగాలకు యునాని మందులు ఎలాంటి దుష్ప్రభావం లేకుండా శక్తివంతంగా పని చేస్తుండగా ఇటీవల వాటి నిర్వహణ అధ్వానంగా మారింది. ప్రభుత్వాల నిర్లక్ష్యం, అధికారులు పట్టింపు లేని తనంతో వాటి మనుగడకు ముప్పు ఏర్పడుతుంది. జగిత్యాల జిల్లాలో మల్యాల, ధర్మపురి, కోరుట్ల, ఎండపల్లి మండలాలలో మాత్రమే యునాని ఆసుప్రతులు ఉండగా ఇవి రాష్ట్ర ప్రభుత్వ ఆదీనంలో కొనసాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ కింద వెల్గటూర్‌లో మరో ఆసుపత్రి ఉంది. అయితే ఈ ఆసు పత్రుల్లో కేవలం వెల్గటూర్‌లో మాత్రమే వైద్యులు ఉండగా వెల్గటూర్, ఎండపల్లిలో ఆ వైద్యుడు మూడు రోజుల చొప్పున విధులు నిర్వహించాల్సి వస్తుంది. మిగితా ఆసుపత్రుల్లో గత ఏడాది మే నుంచి వైద్యులు లేరు. ఇక్కడ పని చేసిన వారంతా వెళ్లిపోవడంతో కొత్త వారిని నియమించలేదు. దీంతో అందులో పని చేసే ఫార్మసిస్ట్‌లే సర్వం అయ్యారు. వారే డాక్టర్లు లేకుండా ఆసుపత్రులను నిర్వహించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కనీసం స్వీపర్, అటెండర్లు లేని దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వం యునాని వైద్య సేవలపై ప్రత్యేక చొరవ చూపాల్సి ఉంది.



ఖాళీగా డాక్టర్ కుర్చీ

దీర్ఘకాలిక వ్యాధులకు మేలు

యునాని వైద్యం అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు ఎంతో ప్రయోజనకరి అని వందలాది రోగులు నిత్యం ఈ మందులను వినియోగిస్తుంటారు. చర్మ వ్యాధులు, కీళ్ల నొప్పులు, కిడ్నీలో రాళ్లు, లివర్ ఇన్‌ఫెక్షన్, మహిళలు ఎదుర్కొనే సమస్యలకు ఈ యునాని వైద్యం ఎంతో మేలు చేస్తుండగా జిల్లా వ్యాప్తంగా గల ఆసుపత్రుల్లో వేలాదిగా నిత్యం మందులు వాడుతుంటారు. డాక్టర్లు లేకపోవడంతో రోగుల సంఖ్య తగ్గి పోతుంది. ఎంతో ఆధరణ కలిగిన ఈ ఆసుపత్రులకు వైద్యులను, సిబ్బందిని నియమించడంతో పాటు, మందుల కొరత లేకుండా ఎప్పటి కప్పుడు సరపరా చేయాలని రోగులు కోరుతున్నారు.

డాక్టర్లు లేరని మందుల సరఫరా నిలిపివేత

యునాని ఆసుపత్రుల్లో డాక్టర్ల లేమితో పాటు మందుల కొరత ఏర్పడింది. దీంతో అరకొర మందులను ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఫార్మసిస్ట్‌లు అందజేస్తున్నారు. ఏళ్ల తరబడిగా మందులను వినియోగిస్తున్న రోగులు మందుల కొరతతో తీవ్ర అసౌకర్యానికి గురవు తున్నారు. రెగ్యులర్‌గా వాడే మందులు లేకపోవడంతో వారంత ఆం దోళన చెందుతున్నారు. మందుల కోసం ఫార్మసిస్ట్‌లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండా పోతోంది. డాక్టర్లు లేకుండా రోగికి ఎలా మందులు అందిస్తారని వైద్య పరీక్షలు చేశాకే మందులు అందించాల్సి ఉంటుందనే సాకుతో మందులను సరఫరా చేయడం లేద ని తెలుస్తుంది. దీంతో డాక్టర్లు లేక మందులు లేక రోగులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిత్యం వందలాదిగా తిరిగి వెలుతున్నారు.



మల్యాలలో గల యునాని ఆసుపత్రి

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినాం

ఉమాపతి, ఫార్మసిస్ట్, యునాని ఆసుపత్రి-మల్యాల

యునాని వైద్యానికి ప్రజల్లో మంచి ఆధరణ ఉన్న నేపథ్యంలో మందుల కొరతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెలుతున్నాం. డాక్టర్ లేక పోవడంతో ఉన్నపాటి మందులను రోగులకు అందిస్తున్నాము. డాక్టర్లు లేకపోవడంతో రోగుల రాక కాస్తా తగ్గింది. అయినప్పటికీ రోగులకు ఇబ్బం దులు కలుగకుండా చూస్తున్నాం.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు



కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్న అదనపు కలెక్టర్

మెట్‌పల్లి రూరల్, మార్చి, 29 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. శుక్రవారం మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో విశాల సహకారం సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. పంటలను సాగు చేసే రైతులతో మాట్లాడి ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోస పోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన విక్రయించుకోవాలన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలకు రూ. 2203, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2183 మద్ధతు ధర చెల్లిస్తుందన్నారు. కేంద్రాలకు తప్ప తాలుల లేని నాణ్యమైన ధానాన్ని తీసుకరావాలని రైతులకు సూచించారు. కేంద్రాల వద్ద రైతులు, హమాలీల కోసం తాగు నీరు, నీడ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా అధికారి హాతీరాం, సహకార సంఘం జిల్లా అధికారి సత్యనారాయణ, ఎల్ఎస్‌సీఎస్ కార్యదర్శి తాళ్లపల్లి ప్రవీణ్‌గౌడ్, రాజయ్య, హమాలీలు, రైతులు, సిబ్బంది ఉన్నారు.



వీరభద్ర స్వామి వారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రాయికల్: రాయికల్ మండలంలోని మైతాపూర్, రాయికల్, శివాజీనగర్, రామాజీపేట, మూటపెల్లి, కొత్తపేట గ్రామాల్లో శుక్రవారం రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి యాసంగి (రబీ) వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో ఎలిగేటి రవి కుమార్, సెంటర్ ఇన్‌చార్జిలు కె.భూమేష్, జి.మహేష్, ఎస్.శంకర్, జి.సురేష్, మహేష్, విప్రశాంత్, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

మల్యాల: మల్యాల వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని సర్వాపూర్‌లో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ప్రారంభించారు. రైతులు మద్దతు ధరల కోసం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. త్వరలోనే సంఘం ఆధ్వర్యంలో మరిన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దత్తత అధికారి అశోక్, సీఈవో మిట్టపల్లి గోవర్దన్, సిబ్బంది సురేష్, శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

మేడిపల్లి: వల్లపల్లి పాక్స్ అద్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పాక్స్ సీఈవో గోపి ప్రారంబించారు. రైతు పండించిన ధాన్యంను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోవద్దు

ఇల్లంతకుంట, మార్చి 29: కాంగ్రెస్ ఇచ్చే హామీలను నమ్మి మరోసారి మోసపోవద్దని టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ యువజన సంఘం నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదన్నారు. రైతులకు ఇస్తామన్న రూ.15 వేల సహాయం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఐదు సంవత్సరాలు ఎంపీగా ఉన్న బండి సంజయ్‌కుమార్ నియోజకవర్గ అభివృద్ధికి ఏనాడూ కృషి చేయలేదన్నారు. విద్యావంతుడైన వినోద్‌కుమార్ కరీంనగర్‌కు రూ.వెయ్యి కోట్లతో స్మార్ట్‌సిటీ తీసుకొచ్చారన్నారు. మనోహరబాద్, కొత్తపల్లి రైల్వేలైన్ ఏర్పాటుకు కృషిచేశారన్నారు. సమావేశంలో జడ్పీవైస్ చైర్మన్ సిద్దం వేణు, యువజన సంఘం నాయకులు జక్కుల నాగరాజు, ఏనుగు రవీందర్‌రెడ్డి, సాదుల్, ఎంద్ర చందన్, సావనపల్లి అనీల్‌కుమార్, శ్రీనివాస్, బాలకిషన్, ప్రశాంత్‌రెడ్డి, శ్రీదత్, వెంకటేశం, రఘు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా నృసింహుని రథోత్సవం

రాయికల్, మార్చి 29: మండలంలోని చెర్ల కొండాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి రథోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి.

ఆలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న జాతర ఉత్సవాలు శుక్రవారం ముగి శాయి. రాయికల్, కోరుట్ల, మల్లాపూర్ మండలాల నుంచి భక్తులు తరలివచ్చి రథోత్సవంలో పాల్గొన్నారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. స్వామివారిని రథంపై ఆసీనులుగా వించి ఆలయం చుట్టూ ఐదుసార్లు తిప్పారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు చర్యలు చేపట్టారు.



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

జగిత్యాల , మార్చి 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని హెబ్రోను, యేసు రక్తం, సీఎస్ఐ తదితర చర్చిల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పెద్ద సంఖ్యలో భక్తుల రాకతో చర్చిలు కిట కిటలాడాయి. భక్తుల కోసం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. సిలువపై పలికిన ఏడు మాటలను ధ్యానించారు. ప్రత్యేక గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా చర్చీల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్, అనంతారం గ్రా మాల్లోని చర్చీలలో గుడ్‌ఫ్రైడే పురష్కరించుకొని ఆరాధనల కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయదాత నక్క ఇంద్రయ్య, దాసరి ఇమ్మాన్యుయేల్, లక్కం ప్రసాద్, అక్కం సంసోన్, పాల్గొన్నారు.

కథలాపూర్ : మండలంలోని భూషణరావుపేట, కథలాపూర్, తాండ్ర్యాల, బొమ్మెన గ్రామాల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఫాస్టర్లు మిట్టపల్లి కిషన్, సామ్యూల్, ఇస్తారు, గాందారి లక్ష్మీనారాయణ ఉన్నారు.

పెగడపల్లి : మండలంలో శుక్రవారం క్రైస్తవ సోదర సోదరీమణులు గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు ఆరవెల్లి, ఎల్లాపూర్, నార్సింహునిపేట, వెంగళాయిపేట, బతికెపల్లి, లింగాపూర్ తదితర గ్రామాలలోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా పలు చర్చిలలో అన్నదానం నిర్వహించారు.

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట, ఊట్‌పల్లి గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు ప్రారంభించారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యం విక్రయించుకోవాలని సూచించారు. రైతాంగం తప్ప, తాలు లేకుండా నాణ్యమైన ధాన్యం కేంద్రాలకు తెచ్చి విక్రయం చుకోవాలన్నారు. జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, సివిల్ సప్లై అధికారి హాతీరాం, సిబ్బంది ఉన్నారు.

మల్లాపూర్: రైతులు దళారులకు ధాన్యాన్ని విక్రహించి మోసపొవద్దని మల్లాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారులు సూచించారు. శుక్రవారం మల్లాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారుల ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం అందజేస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ ఎండీ సిద్ధిక్, ఏఎమ్‌సీ కార్యదర్శి నిరడి సురేందర్, సంఘం కార్యదర్శి పాదం భూమేశ్, సిబ్బంది రవి, రమేష్, రైతులు పాల్గొన్నారు.



జగిత్యాలలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ఫాదర్, క్రైస్తవులు

గొల్లపల్లి : ఏసు ప్రభువును శిలువ వేసిన సందర్భంను పురస్కరించుకుని క్రైస్తవులు జరుపుకునే గుడ్ ఫ్రై డే వేడుకలను గొల్లపల్లి మండలంలో క్రైస్తవులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిలలో గుడ్ ఫ్రై డే వేడుకలను క్రైస్తవులు జరుపుకున్నారు. ఆయా చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఏసు ప్రభువును స్మరించుకున్నారు. ఆయా చర్చిలలో పాస్టర్‌లు బైబిల్ ప్రవచనాలు వల్లించి జీసస్ త్యాగాలను ఉటంకించారు.

బీర్‌పూర్: బీర్‌పూర్ మండలంలోని మంగేళ, కొల్వాయి, నర్సింహులపల్లి, బీర్‌పూర్ గ్రామాలలో గల క్రైస్తవ ప్రార్థన మందిరాలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే(శుభ శుక్రవారం) ను పురష్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చెర్చి పాధర్లు పౌలు, జోషప్, విజయ రాజు, మాణిక్యం, ఇస్సాక్, డేవిడ్ పాల్గొన్నారు.

నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడిగా ప్రణయ్

కొడిమ్యాల, మార్చి 29 : మండలంలోని పూడూర్ గ్రామానికి చెందిన పెండ్యాల ప్రణయ్‌ను బీఆర్ఎస్ యూత్ చొప్పదండి నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రణయ్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నియామకానికి సహకరించిన బీఆర్ఎస్ నాయకులు సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కృష్ణారావు, కొడిమ్యాల, పూడూర్ సింగిల్ విండోల చైర్మనులు రాజనర్సింగరావు, రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అజయ్‌రెడ్డి, రవి కుమార్, మహేష్, లింగారెడ్డి, సోషల్ మీడియా వారియర్స్ కృతజ్ఞతలు తెలిపారు.

స్వామి వారి ఆశీస్సులు ఉండాలి



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

మేడిపల్లి, మార్చి 29: వీరభద్ర స్వామి వారి దయతో మండల ప్రజలు సుఖ సంతోషాలతో సుభీక్షంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నానని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కల్వకోట గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన విప్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీసులు ప్రజలపై ఉండాలని వేడుకున్నారు. అయన వెంట ఏన్గు రమేష్‌రెడ్డి, గంగారెడ్డి, మహ్మద్ వాజిద్, యూసుఫ్, ముబీన్, నర్సరెడ్డి,లవన్, శేఖర్, లక్ష్మిణ్ పాల్గొన్నారు.

బోర్‌వెల్ ఏర్పాటు

మల్యాల, మార్చి 29: మల్యాలలోని 16వ వార్డులో గల కబరస్థాన్‌లో దొంతరవేణి శేఖర్ తన స్వంత ఖర్చులతో బోర్‌వెల్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు శుక్రవారం దాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, సంకుర్తి సునీల్, కీసరి చందు, గుడిసె అలంకార్, ఆంజనేయులు, రవీందర్, శ్రీనివాస్, లక్ష్మన్, శేఖర్, దావుద్, లాల్ మహ్మద్, నూర్ మహ్మద్, సలీం, ఇమామ్, ఖలీల్, రఫీక్, సలీం పాల్గొన్నారు

నవదుర్గ ఆలయంలో జడ్పీచైర్‌పర్సన్ పూజలు

జగిత్యాలరూరల్, మార్చి 29 : జగిత్యాల మండలం లోని మోతె శివారులో నవదుర్గమాతా అమ్మవారిని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ దంపతులు శుక్రవారం దర్శించుకొని అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒడిబియ్యం సమర్పించారు. ఎమ్మెల్సీ కవితపై దుర్గా అమ్మవారి నిండు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ జిల్లా ప్రజలందరూ అమ్మవారి దీవెనలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

గుడి నిర్మాణానికి భూమి పూజ



భూమిపూజ చేస్తున్న గ్రామస్థులు

పెగడపల్లి, మార్చి 29 : మండలంలోని నంచర్ల గౌడ కాలనీలో శుక్రవారం ముత్యాల పోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసి శంఖుస్థాపన చేశారు. నరుకుల నర్సయ్య ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బుర్ర అశోక్, తీగల తిరుపతి, నరుకుల గంగయ్య, రాములు, మల్లయ్య, రాజయ్య, రాములు, పూజారులు రెడ్డి, మొగిలి, రాములు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కొడిమ్యాల, మార్చి 29 : మండలంలోని చెప్యాల గ్రామంలో నిర్మించిన రామాలయ ఆర్చీ(కమాన్) నిర్మాణానికి అదె గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఉట్కూరి రంగారెడ్డి స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు ఒక లక్ష నూట పదహారు రూపాయలను విరాళంగా శ్రీరామ సేవా సమితి సభ్యులకు అందించారు. దాతలకు శ్రీరామ సేవా సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.